


# రూ.12.30 కోట్లతో ప్రగతి పనులు

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి :** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో ఇటీవల విలీనమైన గ్రామాలలో శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ..మిగతా 2లో

www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

మంగళవారం | 14 | అక్టోబర్ | 2025 | పేజీలు: 08


అశేష భక్తుల కొంగుబంగారం సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధికి ప్రభుత్వం రూ.251 కోట్ల రూపాయిలు ఖర్చు చేయనున్నట్లు వరంగల్ ఇన్ ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసిం గ్, సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కతో కలిసి ములుగు జిల్లా మేడారంలోని సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను పర్యవేక్షించారు.



# రూ.251 కోట్లతో మేడారం ప్రగతి

## సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధి లక్ష్యం

### కోటిమందికి పైగా భక్తులు వస్తారని అంచనా

### నాపై ఫిర్యాదు చేసే ఛాన్సే లేదు

### ఆ వార్తలను నమ్మడం లేదు

### వరంగల్ ఇన్‌ఛార్జి మంత్రి, రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**వరంగల్, అక్షిత బ్యూరో :** అశేష భక్తుల కొంగుబంగారం సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధికి ప్రభుత్వం రూ.251 కోట్ల రూపాయిలు ఖర్చు చేయనున్నట్లు వరంగల్ ఇన్ ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసిం గ్, సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కతో కలిసి ములుగు జిల్లా మేడారంలోని సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. అధికారులతో కలిసి ఆలయ పనుల ప్రగతిని ..మిగతా 2లో

# ప్రజావాణితో సమస్యలకు చెక్

## అర్జీలను పరిష్కరించాలి

### ప్రజావాణికి 55 ఫిర్యాదులు

### కలెక్టర్ బి. సత్యప్రసాద్



**జగిత్యాల, అక్షిత ప్రతినిధి :** ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి ..మిగతా 2లో

# నిరంతరం పర్యవేక్షించాలి

## సిపిఆర్‌తో ప్రాణ రక్షణ

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :** మండల ప్రత్యేక అధికారులు మండలాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఇంకా ప్రారంభించని ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నింటినీ వెంటనే ప్రారంభించాలని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఉండాలని, ముఖ్యంగా అకాల వర్షానికి దాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కోరారు. సోమవారం ..మిగతా 2లో




# సీపీఆర్‌తో పునర్జన్మ

## కలెకరేట్‌లో సీపీఆర్ పై అవగాహన

### డిప్యూటీ కలెక్టర్స్ భరీర, మోక్షిత

**మేడ్చల్, అక్షిత బ్యూరో :** సీపీఆర్ తో పునర్జన్మ సాధ్యమని డిప్యూటీ కలెక్టర్స్ భరీర, మోక్షితలు అన్నారు. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఉమా గౌరి ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో పునర్జన్మ పేరుతో సిపిఆర్ (కార్డియోపల్మోనరీ పునరుజ్జీవనం) పైన అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా డిప్యూటీ కలెక్టర్స్ భరీర, మోక్షితలు హాజరై సిపిఆర్ యొక్క విశిష్టత గురించి, సిపిఆర్ పై అవగాహన లేకపోవడం వల్ల జరిగే ప్రాణ నష్టం గురించి తెలిపారు. ఈ సందర్బంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని ..మిగతా 2లో

## రూ.12.30 కోట్లతో ప్రగతి పనులు






**మొదటి పేజీ తరువాయి...**

అన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ ముత్తంగి గ్రామ పరిధిలోని వివిధ కాలనీలలో రూ. 12 కోట్ల 30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు సోమవారం ఉదయం స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా విలీనమైన గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ముత్తంగి పరిధిలోని నూతన కాలనీలలో సీసీ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, పార్కుల అభివృద్ధికి నిధులు కేటాయించామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ముత్తంగి పరిధిలో నూతనంగా నిర్మించబోతున్న సీసీ రోడ్ల ద్వారా మెరుగైన రహదారి సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, మండల తహసిల్దార్ రంగారావు, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, మాజీ వైస్ ఎంపీపీలు స్వప్న శ్రీనివాస్, ప్రభాకర్ గుప్తా, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, మేరాజ్ ఖాన్, సందీప్, రామకృష్ణ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీపీఆర్‌తో పునర్జన్మ




**మొదటి పేజీ తరువాయి...**

డాక్టర్ ఉమా గౌరి మాట్లాడుతూ పునర్జన్మ వారోత్సవాల్లో భాగంగా వారం రోజులు అన్ని కళాశాలలో, బస్టాండ్, రైల్వే స్టేషన్ వంటి స్థలాలలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంపై ప్రత్యక్షంగా నమూనాల ద్వారా శిక్షణ పొందిన డాక్టర్లు శ్రవణ్, వినోద్, శోభనలచే అవగాహన కల్పించడం జరిగినది. ప్రోగ్రాం అధికారిని మల్లీశ్వరి మాట్లాడుతూ పునర్జన్మపై విశిష్టంగా అవగాహన కల్పించాల్సిన అవసరం చాలా ఉన్నందున అన్ని శాఖల అధికారులు వారి శాఖల సిబ్బందికి శిక్షణ ఇవ్వవలసిందిగా అందుకు అవసరమైన సహకారం వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్స్, సిబ్బంది అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రామ్ అధికారులు గీతా, శ్రీదేవి, సత్యవతి, చంద్రకళ, వినోద్, వసంత కుమారి, డెమో, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రూ.251 కోట్లతో మేడారం ప్రగతి

**మొదటి పేజీ తరువాయి...**



సమీక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా 101 కోట్ల రూపాయిలు మంజూరు చేయగా వీటిలో 71 కోట్ల రూపాయిలకు టెండర్లు పిలవడం జరిగిందన్నారు. గతంలో మంజూరైన 150 కోట్ల రూపాయిలతో కలిపి దశలవారీగా శాశ్వత ప్రాతిపదికన ఆలయాభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మేడారం జాతరకు వచ్చే నిధులు జంపన్న వాగులో వరదలాగ జారిపోకుండా గిరిజన, గిరిజనేతరుల ఆరాధ్యదైవాల ప్రాంగణాలను అభివృద్ధి చేస్తామని, దీనిలో భాగంగా రోడ్లు ఇతర నిర్మాణాలు సాగిస్తామని చెప్పారు. మరో 50 రోజుల్లో ఈ పనులకు ఎటువంటి ఆటంకం లేకుండా ఒక క్రమపద్ధతిలో సాగేలా కలెక్టర్, ఎస్పీలకు సూచనలు ఇచ్చామన్నారు. ఆలయాభివృద్ధికి ఎవరు ఎటువంటి సలహాలు సూచనలు ఇచ్చినా స్వీకరిస్తామని, ఈ పనులను మంత్రి సీతక్క స్వయంగా పర్యవేక్షిస్తారని అన్నారు. గతంలో ఈ జాతరకు కోటి మందికి పైగా వచ్చినట్లు అధికారులు చెప్పారని ఈ సారి ప్రభుత్వ అభివృద్ధి చర్యల కారణంగా ఈ సంఖ్య రెట్టింపు అవుతుందన్నారు. మీడియా సమావేశంలో విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు స్పందిస్తూ "లినేనేంటో అందరికీ తెలుసు, 70 కోట్ల కాంట్రాక్ట్ వర్క్‌కు తాపత్రయపడే అవసరం నాకు లేదు. నాపై సహచర మంత్రులు ఫిర్యాదు చేశారంటే నమ్మడం లేదు. ఫిర్యాదు చేయడానికి ఏముంది అధిష్టానానికి ఎవరూ ఫిర్యాదు చేసే ఛాన్సే లేదు. నేను కూడా అలా జరుగుతుందని నమ్మడం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు అభివృద్ధి పనులు చేస్తున్నాం. సమ్మక్క సారలమ్మల వంటి సీతక్క, సురేఖ అక్కలతో ఈ కార్యక్రమాలకు హాజరవుతాను"అని మంత్రి పొంగులేటి చెప్పారు. సమావేశంలో ఎంపీ బలరాం నాయిక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణితో సమస్యలకు చెక్

**మొదటి పేజీ తరువాయి...**




పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 55 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బిఎస్ లత, బి.రాజగౌడ్, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్,జీవాకర్ రెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు,బ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం పర్యవేక్షించాలి

**మొదటి పేజీ తరువాయి...**



ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి సందర్భంగా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం ఆమె జిల్లా అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు. ప్రత్యేక అధికారులు అన్ని కేజీబీవీలు, మోడల్ పాఠశాలలను తనిఖీ చేయాలని, అలాగే మండల స్థాయిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పనులను సైతం పర్యవేక్షించాలని చెప్పారు. పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించి నమోదును పెంచాలని డీఈవో బిక్షపతిని ఆదేశించారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్మిస్తున్న వికలాంగుల ధ్రువపత్రం జారీ కేంద్రం పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని డిఆర్డిఓ శేఖర్ రెడ్డిని ఆదేశించారు. ఇటీవల కాలంలో గుండె జబ్బులతో అనేకమంది మరణిస్తున్నారని, ఇందుకు గాను వైద్య ఆరోగ్యశాఖ ద్వారా జిల్లా వ్యాప్తంగా సిపిఆర్ పై అవగాహన శిబిరాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ ను ఆదేశించారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సిపిఆర్ పై అవగాహనకై ఈ నెల 13 నుండి 17 వరకు సిపిఆర్ పై శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని, ఆయా శాఖల ద్వారా అవసరమైన వారి పేర్లను పంపిస్తే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సిపిఆర్ ప్రాధాన్యత ,గుండెపోటు వచ్చినప్పుడు సిపిఆర్ ద్వారా ప్రథమ చికిత్స అందించే అంశంపై రూపొందించిన ప్రతిజ్ఞను సమావేశానికి హాజరైన వారందరితో చేయించారు.



ఈ నెల 24 లోగా జిల్లాలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు పంపించాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ జిల్లా అధికారులతో కోరారు.

మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,ఇన్చార్జి డిఆర్ఓ వై .అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ పి డి రాజ్ కుమార్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు ఉన్నారు.

కాగా ఈ సోమవారం 90 మంది వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను సమర్పించగా, అందులో 45 రెవెన్యూ శాఖకు సంబంధించి రాగా, మరో 45 వివిధ శాఖలకు వచ్చాయి.

# రూ.20లతో 2 లక్షల బీమా

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ, అక్షిత ప్రతినిధి : వాహనాల ద్వారా స్వల్పకాలిక పనులు చేసే వారందరూ జీవిత బీమా సౌకర్యాన్ని కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఇందుకు గాను వివిధ బ్యాంకులు 2 లక్షల రూపాయల వరకు వివిధ రకాల బీమా సౌక`ర్యాన్ని కల్పిస్తున్నాయని, సంవత్సరానికి కేవలం 20/- రూపాయలు చెల్లిస్తే బీమా వర్తిస్తుందని తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహిం చిన ప్రజావాణి సందర్భంగా జిల్లా అధికారులతో ఆమె మాట్లాడు తూ ముఖ్యంగా ఇటీవల కాలంలో స్వల్ప కాలిక కార్మికుల సంఖ్య పెరిగిపోతున్నదని, ప్రత్యేకించి అమెజాన్, జొమాటో, ఫ్లిప్ కార్ట్ ,తదితర సంస్థలలో వాహనాలపై పనిచేసేవారు, డెలివరీ చేసేవారు అలాగే డ్రైవర్లు, కార్మికులు వీరందరూ ప్రమాదవశాత్తు మరణించినా లేదా అంగవైకల్యం పొందినా బీమా సౌకర్యాన్ని పొందేందుకు ఆస్కారం ఉందన్నారు. ఇందుకుగాను 20 /- రూపాయల ప్రీమియం చెల్లిస్తే సరిపోతుందని, మరణిస్తే రెండు లక్షల రూపాయలు, అంగవైకల్యం కలిగితే లక్ష రూపాయల జీవిత బీమా అందుతుందన్నారు.

ఈ విషయంపై జిల్లాలోని అన్ని మున్సిపల్ కమిషనర్లు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఆదేశించారు . ఇవే కాకుండా ఇంకా అనేక రకాల బీమా పథకాలు ఉన్నాయని ,బ్యాంకర్లు సైతం దీనికి పూర్తి సహకారం అందించాలని చెప్పారు .

ఆయా మున్సిపాలిటీ పరిధిలో పనిచేసే స్వల్పకాలిక కార్మికులందరికీ ప్రమాద బీమా వర్తింప జేసేందుకు శిబిరాలు నిర్వహిం చాలని ఆదేశించారు. 20/- రూపాయల ప్రీమియం తో పాటు, ఆధార్ ,మొబైల్ నెంబర్ వంటివి ఇవ్వాలని, 18 నుండి 70 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారందరికీ బీమా చేసుకోవచ్చుని ఆమె తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి ,గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమా ర్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు.

## కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయంలో ప్రధాన దేవాలయాల ఉద్యోగుల జేఏసీ ఏర్పాటుకు సన్నాహాక సమావేశం




కొమురవెల్లి అక్షిత న్యూస్:రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మరియు టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన దేవాలయాలు అయినటువంటియాదగిరిగుట్ట, వేములవాడ, భద్రాచలం, కొండగట్టు, కొమురవెల్లి ,బాసర, ఆలయాల్లో పనిచేసేఉద్యోగుల నూతన జేఏసీ ఏర్పాటు కొరకు కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి సన్నిధిలో సమావేశం ఏర్పాటు కొరకు కొమురవెల్లి ఆలయ ఉద్యోగుల సంఘం వారు సన్నహాక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమ ంలో ప్రధాన దేవాలయాల ఉద్యోగుల జె ఏ సి కో చైర్మన్, రాష్ట్ర టీఎన్జీవో కార్యదర్శి, ఉపాధ్యాయుల చంద్ర శేఖర్, లతోపాటుగా దేవాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పడిగన్న గారి ఆంజనేయులు, ఆలయ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్ ,పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు,ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్,జూనియర్ అసిస్టెంట్లుమధుకర్, లక్ష్మీరాజం, నరసింహులు, ప్లంబర్ విజయకుమార్, మధుసూదన్ శర్మ, అర్చకులు భాస్కర్,చిన్న మల్లికార్జున్,రవి,వినయ్ కుమార్, మరియు ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడమే మధ్యాహ్న భోజనం..

### మెనూ ప్రకారం కూరలేవి...?



నంగునూరు, అక్షిత ప్రతినిధి నంగునూర్ మండలం బద్దిపడగ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా పరిశీలిం చారు. పప్పు, బెండకాయ తో సాంబారు , గుడ్డు మాత్రమే వండారని కామన్ డైట్ మెనూ లో భాగంగా ఇంకో కూర వండలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి ప్రభుత్వం మధ్యాహ్న భోజన ఉద్దేశం అని ఏ తెలిపారు. వంట సరుకులు, చేసిన కూర పర్యవేక్షణ మరియు భవనం పైనుండి నీరు కారుతున్నా పట్టించుకోవట్లేదని ప్రిన్సిపల్ పద్మ పైన ఆగ్రహం వ్యక్తం చేస్తూ విధుల్లో ఇంత నిర్లక్ష్యంగా ఉన్నందుకు గాను కఠిన చర్యలు తీసుకోవాలని డీఈఓ కి ఫోన్ ద్వారా ఆదేశించారు. విద్యార్థుల తో రోజు ఆహారం మంచిగా పెడుతున్నారని ఆరా తీశారు. విద్యార్థులకు వడ్డించే ప్రక్రియను పరిశీలిస్తూ అన్నం సాంబారు సరిపడినంత పెట్టుకోవాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులకు స్వయంగా వడ్డించారు. ఆహారం సరిపడినంత తినాలని పారవేయకూడదని సూచిం చారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ విద్యార్థులతో ఆప్యాయంగా పలకరించారు. బాగా తినాలని తింటేనే చదువుకోడానికి శక్తి వస్తుందని జీవితం లో ఒక లక్ష్యం పెట్టుకొని చదవాలని మంచి క్రమశిక్షణ అలవాట్లతో ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వాడాలని కూరల్లో రుచి మెరుగుపరచాలని వంట సిబ్బందిని హెచ్చరించారు. విధులు సక్రమంగా నిర్వహించాలని లేనిహెడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సి సి ఐ కేంద్రాలు తక్షణమే ప్రారంభించి పత్తి రైతులను ఆదుకోవాలి:ఎఐయుకెఎస్



సత్తుపల్లి, అక్షిత న్యూస్: మోదీ ప్రభుత్వం విదేశీ పత్తి దిగుమతి పై సుంకం ఎత్తివేసిన నేపథ్యంలో విదేశీ పత్తి మోజులో స్వదేశీ రైతుల పత్తిని కొనుగోలు చేయటానికి రాష్ట్రంలోని జిన్నింగ్ మిల్లులు సాకులు వెతికే చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని అఖిల భారత ఐక్య రైతు సంఘం కల్లూరు డివిజన్ అధ్యక్షుడు ఒగ్గు నాగిరెడ్డి అన్నారు.అదే విధంగా పత్తి కొనుగోలుకు సీసీఐ నిబంధనలు అమలు చేయలేము అనే సాకుతో జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు పత్తి కొనుగోలుకు తీవ్రమైన జాప్యం చేస్తున్నాయి అని జాబ్ వర్క్ టెండర్లలో పాల్గొనకుండా మొండికేస్తున్నాయని జిన్నింగ్ మిల్లర్లు సీసీఐ వాళ్ళు చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారు అని దీనివలన పత్తి రైతులకు మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా పరిస్థితి తయారయింది అని ఈ సంవత్సరం అధిక వర్షాలకు పత్తి దిగుబడి గణనీయంగా తగ్గిపోయింది అని యావరేజ్ గా ఎకరానికి రెండు మూడు క్వింటాళ్ల కంటే దిగుబడి రాని పరిస్థితి రైతులకు కనీసం పెట్టుబడులు రాని పరిస్థితి ఉందని పత్తి అమ్మగా వచ్చిన రాబడితో నే రైతులు రెండవ పంట వేస్తారు మిర్చి పంటకి పెట్టుబడులు పెడతారు అని నేడు సీసీఐ కేంద్రాలు తెరవక పోవడం వలన దళారులు గ్రామాల్లో రైతులను నిలువు దోపిడి చేస్తున్నారు అని క్విం టాలుకు 4000 నుండి 5000 రూపాయలు చెల్లించి కొనుగోలు చేస్తున్నారు అని ఒకవైపు దిగుబడి లేక మరొకవైపు ధర లేక రైతాంగం దివాళా తీస్తుంది అని రాష్ట్ర వ్యవసాయ మంత్రి ప్రకటనలకే పరిమితం కాకుండా తక్షణమే జిన్నింగ్ మిల్లు యాజమాన్యాలపై ఒత్తిడి తెచ్చి సీసీ ఐ కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి అని మిల్లుల యాజమాన్యం ముందుకు రాకుంటే మార్కెట్ యార్డుల్లో సీసీ ఐ కేంద్రాలను ప్రారంభించి మద్దతు ధర 8110 రూపాయలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రైతుల బాధలను అర్థం చేసుకొని పత్తి రైతుల సమస్యల ఎడల స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నాం అని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏ ఐ యూ కె ఎ స్ ) కల్లూరు డివిజన్ అధ్యక్షులు ఒగ్గు నాగిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ధాన్యం తడిసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎలిమినేటి సత్యనారాయణ



వలిగొండ/ అక్షిత న్యూస్: వర్షం కురిసి ధాన్యం తడవడంతో నష్టపోయిన రైతులను ఆదుకో వాలని మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎలిమినేటి సత్యనారాయణ అన్నారు.వలిగొండ మండలంలో ఆదివారం తెల్లవారు జామున కురిసిన భారీ వర్షానికి తుర్కపల్లి (ఎం)గోపరాజు పల్లి, అరూరు, వలిగొండ, వర్కట్ పల్లి గ్రామాలలో వరద దాటికి దాన్యం పూర్తిగా కొట్టుకుపోవడంతో రైతులు నష్టపోయారని దిక్కుతోచని పరిస్థితిలో రైతులు ఉన్నారని ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ఎలిమినేటి సత్యనారాయణ ఆయన కోరారు. పంట పండించుకుని పండిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి వడ్లను ఆరబోయగా అనుకోకుండా వచ్చిన వర్షానికి ధాన్యం కొట్టుకుపోవడం రైతులను ఎంతో బాధ కలిగించిందని వారు అన్నారు

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



## పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి




**సూర్యాపేట టౌన్, అక్టోబర్ 13, అక్షిత న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికై కృషి చేయాలని పార్టీ ఏఐసి సి పరిశీలకులు శరత్ రౌత్ అన్నారు. సోమవారం ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు పారదర్శకంగా కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుని ఎంపిక చేయడంలో భాగంగా సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎలాంటి లాభాపేక్ష లేకుండా పార్టీ అభివృద్ధికి పాటుపడిన వారికి మాత్రమే పదవులు ఇవ్వనున్నట్లు తెలిపారు. యువతకు ప్రాధాన్యత ఇస్తూ, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల నుండి ఆరుగురి పేర్లను ఏఐసిసికి పంపించడం జరుగుతుందని, వారిలో ఒకరిని డిసిసి అధ్యక్షునిగా ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. తాను జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తానని, నాయకులు, కార్యకర్తలతో పాటు పౌర సమాజం ఎన్జీవోలను కలుస్తానని, అయితే తమ అభిప్రాయం ఎవరైనా తెలపొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సి సి అద్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, ఓబీసీ సెల్ రాష్ట్ర నాయకులు తండు శ్రీనివాస్ యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 102 చరవాణిలు అందజేత



**సూర్యాపేట టౌన్, అక్టోబర్, 13 అక్షిత న్యూస్:** తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అనే ప్రకటలను నమ్మి మోసపో వద్దని ఎస్పీ నరసింహ సూచించారు. చోరీ గురైన, పోగొట్టుకున్న 102 సెల్ ఫోన్లను సోమవారం ఎస్పీ కార్యాలయంలో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... ఈ సంవత్సరంలో 6 విడుతలుగా సుమారు రూ. 7.15 కోట్ల విలువ చేసే చరవాణులను బాధితులకు అందజేశామన్నారు. పోలీసు ప్రజల ఆస్తుల రక్షణలో అనుక్షణం ప్రజల పక్షాన పని చేస్తుంది, మన కోసం పోలీసు ఉన్నారని భావన కలిగి వారి కృషిని గుర్తించాలి అని అన్నారు, ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే పోర్టల్ లో నమోదు చేసుకోవాలని, మొబైల్ ను బ్లాక్ చేసి, మీ సేవా ద్వారా ధరఖాస్తు సమీపంలోని పోలీసు స్టేషన్ లో పిటీషన్ ఇవ్వాలన్నారు. ప్రజలు, వినియోగదారులు ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ప్రజా భద్రతలో అనుక్షణం కృషి చేస్తున్నామని, మీ ప్రాంతాల్లో జరుగుతున్న అశాంఘిక కార్యక్రమాలపై పోలీసుకు సమాచారం ఇవ్వాలని, వాటిని ప్రశ్నించే ప్రతిఒక్కరు యూనిఫాం లేని పోలీసు అని, వీటిపై తమకు సమాచారం ఇవ్వాలని, సమాచారం అందజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య...

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### పటాన్‌చెరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం





**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో చేపడుతున్న సంస్కరణల మూలంగా ప్రభుత్వ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు రావడంతో పాటు,విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు వివిధ పరిశ్రమల సహాయ సహకారాలతో నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు.పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మన ఊరు మన బడి పథకం ద్వారా రూ.67 లక్షలతో నిర్మించిన 4 అదనపు తరగతి గదులు,ఆర్డిసి కాంక్రీట్ ఇండస్ట్రీస్ సి ఎస్ ఆర్ నిధులతో రూ.10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన మరో రెండు అదనపు తరగతి గదులను సోమవారం ఆయన ప్రారంభించారు.విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ, నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు.పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడంతో పాటు ఆధునిక వసతులతో విద్యా బోధనను అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలలో ఉద్యోగాలు సాధిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. రూ.పది లక్షల సి ఎస్ ఆర్ నిధులతో పాఠశాలకు రంగులు వేయించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, పంచాయతీరాజ్ డిఇ సురేష్, ప్రమోద్ గౌడ్,ఆర్డిసి పరిశ్రమ ప్రతినిధి నరేష్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ పేస్ 2 కి కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలి



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** తిరుమలగిరి మండల కేంద్రంలో సామాజిక అఖిలపక్ష నాయకుల సమావేశంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ ఎస్సారెస్పీ పేస్ 2 కాలువకి కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పేరును ప్రకటించాలని 1971 వ సంవత్సరం నుండి ఆయన ఈ తుంగతుర్తి అదేవిధంగా ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాంతానికి త్రాగు సాగునీరు కోసం కచ్చితంగా ఎస్సారెస్పీ ద్వారా నీళ్లు తేవడమే తన జీవిత ఆశయంగా ఎన్నో పోరాటాలు నడిపినటువంటి భీమ్ రెడ్డి నరసింహారెడ్డి కి ఆ కాలువకు ఆయన పేరు పెట్టడం ఆయనకే కాదు ఈ ప్రాంతానికి సముచిత గౌరవంగా భావిస్తామని ఆయన అన్నారు. అది కాకుండా నిన్న జరిగిన దివంగత మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభలో ముఖ్యమంత్రి ఎస్సారెస్పీ కాలువకు దామోదర్ రెడ్డి పేరును ప్రకటించడం తీవ్ర మనోవేదనకు గురిచేసిందని దయచేసి ముఖ్యమంత్రి పూర్తి విషయాలను సేకరించి ఇక్కడ జరిగిన ఉద్యమాల వివరాలు తెలుసుకొని ఆ కాలువ ఇక్కడికి రావడానికి బి ఎన్ చేసిన పోరాటం ఇక్కడి ప్రజల ఉక్కు సంకల్పం తెలుసుకొని మరొకసారి పునర్ సమీక్షించి ఎస్సారెస్పీ కాల్వకు బీఎన్ పేరు పెట్టే విధంగా పునర్ ఆలోచన చేయాలని ఇక్కడ అఖిలపక్ష నాయకులు సంపూర్ణ మద్దతుతో డిమాండ్ చేశారు. దామోదర్ రెడ్డి ని ముఖ్యమంత్రి గౌరవించడంలో అర్థం ఉంది మేమందరం ఆయనకు మద్దతిస్తున్నాం కానీ కాలువ పేరు పెట్టడంలో దామోదర్ రెడ్డి జీవించి ఉన్నప్పుడు బిఎన్ పేరు ప్రకటించారని గుర్తు చేస్తున్నాము. దయచేసి తుంగతుర్తి నియోజకవర్గం సాయిధరైతంగా పోరాటానికి, ప్రజాస్వామ్య పోరాటాలకు పుట్టిన గడ్డా అని ఇక్కడ ప్రజల మనోభావాలు తీసుకోకుండా పేరును ప్రకటించడం ఇబ్బందికరమైన విషయమని ఇప్పటికైనా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చి శ్రీరామ్ సాగర్ కాల్వకు బీఎన్ పేరు తప్పకుండా ప్రకటించాలని అది ప్రజల అభిస్థానికి విలువ ఇచ్చినట్టు అవుతుందని ఆయన గుర్తు చేశారు. ఈ పత్రిక సమావేశంలో సిపిఐ పార్టీ డివిజన్ కార్యదర్శి ఎల్లంల యాదగిరి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బూర్గుల ప్రభాకర్, ఎంసిపిఐ యు తుంగతుర్తి నియోజకవర్గ కార్యదర్శి నలుగురి రమేష్, జై భారత్ బీసీ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు దుస్సా రామ్మూర్తి, సిపిఎం పార్టీ తిరుమలగిరి మండల కమిటీ సభ్యులు వనం సోమన్న, సామాజిక ఉద్యమ నాయకులు చింతకింది సోమనారాయణ నేత, చేను శ్రీనివాస్,కందుకూరి ప్రవీణ్, ఎండి ఖాసిం , లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా వైన్స్ షాపుల నిర్వాహకులు దూరాన్ని పాటించాలి.

### మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న



**మునుగోడు, అక్షిత ప్రతినిధి:** మునుగోడు మండల కేంద్రంలో నిర్వహించే వైన్ షాపులు ఊరుకు కిలోమీటర్ దూరంలో నిర్వహించి అదేవిధంగా ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అదే విధంగా ప్రజల ఆరోగ్యాలు దృష్టిలో ఉంచుకొని మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఊరి చివర భాగాల్లో వైన్ షాపులు నిర్వహించాలని మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న అన్నారు.గతంలో మునుగోడు నడిబొడ్డున అనగా మహిళల ఆధార దైవమైన ఎల్లమ్మ గుడికి దగ్గర ప్రాంతంలో అదేవిధంగా భారత రాజ్యాంగ నిర్మాత మనం కొలుచుకునే డాక్టర్ భీమ్ రామ్ అంబేద్కర్ విగ్రహానికి కనీస 20 ఫీట్ల దూరంలో వైన్ షాప్ ఉండడం బాధాకరం అన్నారు. ఎస్సీ కాలనీ కానుకొని ఇంకో వైన్ షాపు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుకున్నారు అనారోగ్యాల పాలైనారు సాయంత్రం ఐదు గంటలకు మహిళలు గాని షాపింగ్ గాని రోడ్డుపైకి రావాలంటే మహిళలు రాలేకపోయారు గ్రామ ప్రజలు అనేకమైన ఇబ్బందులు పడ్డారు ఆ వైన్ షాప్ లోనే సిటీకులు పెట్టడం వల్ల తక్కువ తాగిన కొంత మంది షాపుల ముంగల ఇళ్ల ముందల మాలముద్రం చేసేవారు రోడ్డుపైన శుభ్రత కోల్పోయేవారు ఆడవారు రోడ్డుపైకి వచ్చే పరిస్థితి లేకుండా పోయింది పెద్ద మనుషులు కూడా రోడ్డుపైకి రావాలంటే తాగిన వారితో తట్టుకోలేక రాలేకపోయారు కావున దయచేసి ఆప్కారి గారు గాని కలెక్టర్ గారి గాని ఎమ్మెల్యే గారు గానీ సంబంధిత అధికారులను కోరినది ఏమనగా వైన్ షాపులు ఊరుకు కిలోమీటర్ దూరంలో ఉంచి నడపగలరు అదేవిధంగా వైన్ షాపుల్లో సిట్టింగ్ అనేది ఎత్తివేయగలరు లేదా డ్రింక్ అండ్ డ్రైవ్ పోలీసువారి నిలిపివేయగలరు ఎందుకనగా ప్రభుత్వం ఇక్కడ షాపులు తెరిచి తాపీ అక్కడ పోలీసు వారిచే పైసలు చెల్లించుకోవడం సరికాదు అని పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని వైన్ షాపులలో సిటింగులు ఎత్తేసి డ్రంక్ అండ్ డ్రైవ్ పెట్టగలరు అని సూచన చేస్తూ మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న కోరనైనది.

# అండర్పాస్‌లో నీళ్లు..

# అవతలివైపుకు పోయేదెట్లా?







### అండర్ బ్రిడ్జి కింద నీళ్లు

### గ్రామ ప్రజల అవస్థలు

### అండర్పాస్ దాటాలంటే బైక్ పట్టాల పైకి ఎక్కించాల్సిందే

**వలిగొండ/ అక్షిత న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఎదుల్లగూడెం రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి కింద తరచుగా నీరు నిలవడం వల్ల ఎదుల్లగూడెం గ్రామంతో పాటు, పరిసర గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. చిన్నపాటి వర్షానికే రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి కిందకు వరద నీరు చేరుతుంది. అంతే కాకుండా చుట్టుపక్కల ఉన్న పంట పొలాల్లోని వరద నీరు కూడా రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి కిందకు చేరి.. రైల్వే బ్రిడ్జి పట్టాల సమీపం వరకు వరద నిలిచిపోతుంది. ఎదుల్ల గూడెం గ్రామ సమీపంలోని రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని దాటాలి. ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రైల్వే అండర్ బ్రిడ్జి కింద వరద నీరు చేరింది. ఫలితంగా ఆ మార్గంలో ప్రజలు రాకపోకలు సాగించలేని పరిస్థితి నెలకొంది.

**ద్విచక్ర,4 చక్రాల వాహనాలకు ఇబ్బందే..**

దాదాపు 18 ఫీట్లు ఎత్తు ఉన్న రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి కింద దాదాపు 9 ఫీట్ల వరకు నీరు నిలిచింది. సమీప గ్రామాల ప్రజలు బ్రిడ్జి కింద వర్షపు నీరు నిలవడం వల్ల రైల్వే ట్రాక్ పైనుంచి, రాకపోకలు సాగిస్తున్నారు. రైల్వే ట్రాక్ దాటడానికి వాహనదారులు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కార్లు, ట్రాక్టర్లు, లారీలు గ్రామాలకు వెళ్లే పరిస్థితి లేదు. ఎవరైనా ఆరోగ్యం బాగాలేక వైద్యం చేయించుకోవాలంటే.. రైల్వే ట్రాక్ వరకు ఒక వాహనంలో వచ్చి అక్కడి నుంచి.. మరో వాహనాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిందే.

**ఆయా గ్రామాల ప్రజల అవస్థలు**

భువనగిరి – చిట్యాల మార్గంలో ఎదుల్లగూడెం స్టాప్ నుంచి ఎదుల్లగూడెం, ఆవాస గ్రామం చైతన్య పురి, ప్రొద్దుటూరు, ఎదుల్ల గూడెం గ్రామాలకు వెళ్లాల్సిన వారంతా రైల్వే అండర్ బ్రిడ్జి కింద నుంచి వెళ్లాల్సిందే. నీరు ఎక్కువగా ఉన్నప్పుడు ట్రాక్ పైనుంచి నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి. ద్విచక్రవాహనాలు ట్రాక్ దాటాలంటే పట్టాల మీదుగా ఆపసోపాలు పడాల్సిందే. ఎదుల్లగూడెం, పొద్దుటూరు గ్రామాల్లో దాదాపు నాలుగైదు వేల జనాభా ఈ మార్గం గుండానే ప్రయాణించాల్సి ఉంటుంది. ముఖ్యంగా రాత్రివేళల్లో అత్యవసర పరిస్థితుల్లో వెళ్లాలంటే అష్టకష్టాలు పడాల్సిందే.

**డిజైన్లో లోపం వల్లే సమస్య**

రైల్వే అండర్ ప్రాస్ బ్రిడ్జి కింద ఉన్న నీటిని తోడడానికి పైప్లైన్ నిర్మాణంలో ఉన్నా తోడుతున్న నీటి కంటే.. రెట్టింపు నీరు వచ్చి చేరుతుంది. ఒకసారి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి కిందికి వచ్చిన నీటిని తొలగించడానికి రోజు కంటే ఎక్కువ సమయం తీసుకుంటుందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ఇంజినీరింగ్ డిజైన్ లోపం వల్లనే ఈ పరిస్థితి తలెత్తిందని పరిసర గ్రామ ప్రజలు అంటున్నారు. భూమిపై ఉన్న రైల్వే పట్టాలు దాదాపు 18 ఫీట్ల కంటే ఎక్కువ లోతులో ఉండటం వల్ల నీరు పూర్తిగా అందులోనే నిలిచిపోతుందని స్థానిక ప్రజలు అంటున్నారు. దీనికి పరిష్కార మార్గంగా నీటిని తోడడానికి మోటార్ సామర్థ్యం పెంచాలని కోరుతున్నారు. పంటపొలాల్లోని నీరు కూడా రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి కిందకు చేరకుండా రైల్వే అధికారులే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కాశిబుగ్గ బార్ షాపులో కత్తులతో దాడులు



**వరంగల్, అక్షిత బ్యూరో:** ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలోని కాశిబుగ్గలోని కాళిక బార్ షాప్‌లో ఇద్దరు యువకులపై ఓవర్గం యువకులు కత్తులతో దాడి చేసిన ఘటన ఆదివారం రాత్రి కలకలం రేపింది. బార్ షాప్‌లో మద్యం సేవిస్తున్న ఇద్దరిపై కత్తులతో దాడి చేసి తీవ్ర గాయపర్చినట్లు సమాచారం. సంఘటన మొత్తం సీసీ కెమెరాలలో రికార్డు అయ్యింది. విషయంపై స్పందించిన ఏనుమాముల పోలీసులు విచారణ జరిపి కేసు నమోదు చేశారు. స్థానికుల సమాచారం ప్రకారం ప్రతిరోజూ పదుల సంఖ్యలో యువకులు ఆయుధాలతో బార్ షాప్ ప్రాంతానికి చేరుకొని భయభ్రాంతులు కలిగిస్తున్నారని, వారిని అదుపు చేసే వారు లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సదరు వర్గం యువకులకు కౌన్సిలింగ్ ఇచ్చి నియంత్రణ కల్పించాలని, స్థానిక ప్రజలను సైతం చాలా ఇబ్బందులకు గురి చేస్తూ వాహనాల అడ్డం పెడుతూ ప్రజలపై తిరగబడుతున్నారని స్థానికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం పోలీసులు నీపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నవీన్ యాదవ్‌ను అభినందించిన మల్లి బాబు యాదవ్

### చిన్న శ్రీశైలం నవీన్ యాదవులను సన్మానించిన మల్లి బాబు యాదవ్






**ఖమ్మం/అక్షిత బ్యూరో:** జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్య ర్థిగా ప్రకటించబడిన నవీన్ యాదవ్ ను ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తూరు సింహాద్రి యాదవ్ హైదరాబాదులోని వారి స్వగృహ ంలో కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. యాదవుల ప్రతినిధిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రికార్డు స్థాయిలో అత్యధిక మెజారిటీతో గెలవాలని యాదవులమంతా రాజకీయాలు పార్టీ లు వర్గాలకుతీతంగా అందుకు సహకరి స్తామని నవీన్ యాదవ్ కు భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ ను కూడా కలిశారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల వారి పక్షపాతి అని మరొకసారి రుజువైందని నిరంతరం సామాజిక సేవలో నిత్యం ప్రజలతో మమేకమై అన్ని వర్గాలతో ముఖ్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల తో పాటు ముస్లిం మైనార్టీ వాళ్ళతో కూడా సంబంధాలు కలిగిన నవీన్ యాదవ్ కు టికెట్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని హర్షం ప్రకటిం చారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతున్న తరుణంలో బీసీ బిడ్డకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించినందుకు కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలుపుకుంతున్నట్లు తెలిపారు. 17 వ తారీఖున జరిగే నామినేషన్ కార్యక్రమం కు ఖమ్మం జిల్లా నుండి యాదవులు భారీఎత్తున పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరావు మొరిమేకల కోటయ్య తుప్పాతి రవి రాజు యాదవ్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో విజయవంతంగా ముగిసిన టెక్ ఫెస్ట్ జోనల్స్





**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** భారతీయ సాంకేతిక సంస్థ (ఐఐటీ) బాంబే సహకారంతో హైదరా బాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఆసియాలోనే అతి పెద్ద సైన్స్ అండ్ టెక్నాలజీ ఫెస్టివల్ టెక్ ఫెస్ట్,ఐఐటీ బాంబే యొక్క ప్రాంతీయ రౌండ్ అయిన టెక్ ఫెస్ట్ హైదరాబాద్ జోనల్స్ 2025ను విజయవంతంగా నిర్వహించింది. గీతంలోని ఈఈసీఈ విభాగంతో పాటు జీ-ఎలక్ట్రా (స్మార్ట్ సిస్టమ్స్ క్లబ్) నిర్వహించిన ఈ టెక్ ఫెస్ట్ జోనల్స్ పోటీలు విద్యార్థులలో ఆవిష్కరణ,సమస్య పరిష్కారం, సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.అదే సమయంలో వారి నైపుణ్యాలు,సృజనాత్మకతను ప్రదర్శించడానికి జాతీయ వేదికను అందించారు.

హైదరాబాదు ఎడిషన్ లో నాలుగు ప్రధాన పోటీలు జరగ్గా, ఈ ప్రాంతంలోని పాఠశాలలు, కళాశాలలకు చెందిన పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.కోడ్ కోడ్:ఆన్ లైన్ కోడింగ్ ఛాలెంజ్ (తొమ్మిదో తరగతి నుంచి ఇంజనీరింగ్ చివరి ఏడాది విద్యార్థుల వరకు)మెష్ మెరైజ్: లైన్ ఫాలోవర్ రోబోటిక్స్ ఛాలెంజ్ కోజ్మో క్లెంచ్: పిక్ అండ్ ప్లేస్ మాన్యువల్ నియంత్రించే కంట్రోల్డ్ బాట్ పోటీ టీఎఫ్ వో (టెక్ ఫెస్ట్ ఒలింపియాడ్):పాఠశాల విద్యార్థుల కోసం టెక్నికల్ క్విజ్ (8-10 తరగతులు)గీతంలోని ఆరుగురు అధ్యాపకులు, 40 మంది విద్యార్థి వాలంటీర్లు, ఇద్దరు సాంకేతిక సిబ్బంది సమన్వయంలో దాదాపు 400 మందికి పైగా ఔత్సాహిక విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ పోటీలు అసాధారణ మైన సృజనాత్మకత,బృంద కృషి, ఆవిష్కరణలను ప్రదర్శించి విజయవంతంగా ముగిశాయి. ఇందులో పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు.స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవిల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని, అధ్యాపకులు ఎం.నరేష్ కుమార్, బి. బాలాజీ నాయక్ సమన్వయం చేశారు.విద్యార్థి సమన్వయకర్తలు ఎం.గౌరీశంకర్,ఎ.వేణురెడ్డి తదితరులు అంకితభావంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించి,విజయవంతం చేయడానికి కృషి చేశారు.

## యలమంచి ఉదయ్ కిరణ్ చే క్రికెట్ టోర్నమెంట్ విజేత లకు బహుమతుల పంపిణీ..

### సి వో ఈ సీ అకాడమీ ఫౌండర్ శ్రీ మానస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ..



మియాపూర్ ప్రతినిధి.. మియాపూర్‌లోని నీలిమ గ్రీన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్రికెట్ అకాడమీ (సి వో ఈ సి) ఆధ్వర్యం లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ అవార్డు పంపిణీ కార్యక్రమం ను ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్ర మానికి మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపకుడు, ఛైర్మన్ శ్రీ యలమంచి ఉదయ్ కిరణ్ ముఖ్య అతిధిగా హాజరై, విజేతలు, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుల గ్రహీతలు, బెస్ట్ వికెట్కీపర్, బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్‌మన్లకు మెమెంటోలు , షీల్డ్స్ అందజేశారు. యలమంచి ఉదయ్ కిరణ్ తన ప్రసంగంలో "క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి. ఇలాంటి అకాడమీలు భవిష్యత్తు క్రీడా ప్రతిభావంతులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయి, " అని పేర్కొన్నారు. విజేతలు, వారి తల్లిదండ్రులను వారి నిరంతర ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, అకాడమీ ఫౌండర్ శ్రీ మానస్ ముట్టవారపు, కోచులు దివాకర్, విష్ణు లను, వారి అద్భుత శిక్షణా నైపుణ్యాలు , యువ క్రీడా కారుల ప్రతిభాభివృద్ధిలో చేసిన అంకితభావం కోసం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంలో వారికి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో శరత్, రాధాకృష్ణ, గోకినేపల్లి రమేష్, మధు, సతీష్, సహా అనేక చిన్నారులు, తల్లిదండ్రులు, కోచులు , గ్రౌండ్ సిబ్బంది ఘనంగా పాల్గొన్నారు, కార్యక్రమాన్ని మరింత స్ఫూర్తిదాయకంగా, ఘనతవంతంగా స్మరణీయంగా తీర్చిదిద్దారు.

## జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

### బిబి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు



యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ : జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో జిల్లాలో ఉన్న ఆరు ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకుయాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలు ఉన్నాయి పాఠశాలలు మండల కేంద్రం పేరుతో ఉన్న మండల కేంద్రానికి నాలుగు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని , విద్యార్థులు మండల కేంద్రం నుండి పాఠశాలకు 4, 5 కిలోమీటర్లు కాలినడకన ఆటోలలో ప్రైవేటు వాహనాలు వెళ్తున్నారు పాఠశాలకు సమయానికి వెళ్ళలేక విద్యార్థులు చాలా ఇబ్బందిగా గురవుతున్నారు గ్రామాల నుండి వచ్చే బస్సులు సమయానికి రాక పాఠశాలకు సమయానికి వెళ్లలేని దృష్టి ఎదుర్కొంటున్నారు గతంలోనే బొమ్మలరామారం మండలంలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు బస్సు లేక ప్రైవేటు వానలో ప్రయాణం చేస్తున్న ఇద్దరు విద్యార్థులను హాజీపూర్ ఘటనలో అత్యాచారం చేయడం జరిగింది. కావున ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు మండల కేంద్రంనికి దూరంలో ఉన్న అడవిలలో పాఠశాలలో ఉన్నాయి కావున విద్యార్థులకు కాలినడక వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు అత్యాచారాలు ఘటనలు జరిగే ప్రమాదం ఉన్నాయని, విద్యార్థులకు ప్రైవేట్ వాహనాలు వెళ్ళలేక కాలినందుకు వెళ్తున్నారు కావున ప్రభుత్వం వెంటనే స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు పాల్గొన్నారు...

# పోలీస్ ఫ్లాగ్ డే"

# వ్యాసరచన పోటీలు

### విద్యార్థిని, విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు

### ఎస్పీ పరితోష్ పంకజ్




మెదక్, అక్షిత బ్యూరో: దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలను స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం/ "పోలీస్ ఫ్లాగ్ డే" నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల సేవా కార్యక్రమాలను చేపడ్డం జరుగుతుందిని, ఇందులో భాగంగానే సంగారెడ్డి జిల్లా విద్యార్థిని, విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా వ్యాసరచన పోటీ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. కావున ఆసక్తి గల వారు ఈ ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలలో పాల్గొన వలసిందిగా సూచించడం జరుగుతుంది.

ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలలో, 6వ తరగతి నుండి పోస్టు గ్రాడ్యుయేషన్ చదివే విద్యార్థులు పాల్గొనడానికి అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు తమ వ్యాసాలను రాసి, అక్టోబర్ 31 వ తేదీ లోగా ఆన్లైన్ లో సబ్మిట్ చేయవలసి ఉంటుంది. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 1వ, 2వ, 3వ స్థానాల్లో నిలిచిన విజేతలకు బహుమతులు ఇవ్వడంతో పాటు, రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచాలని ఎస్పీ సూచించారు.

వ్యాసరచన అంశం (డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు)

పోటీలో పాల్గొనే విధానం:

1. ఈ లింక్ ద్వారా పోలీసు ఫ్లాగ్ డే పోర్టల్ లో
2. మీ మెయిల్ ఐడి, పేరు, ఫోన్ నెంబర్, విద్యార్హత తదితర వివరాలు నమోదు చేయండి.
3. వ్యాసాన్ని పేపర్‌పై రాసి, ఫోటో జేపీజీ/పిడిఎఫ్ ఫార్మాట్‌లో 500 పదాలు మించకూడ రాసి, అప్‌లోడ్ చేసి, సబ్మిట్ చేయవలసి ఉంటుంది..

# ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలి

### ఉద్యోగులు తమ తల్లిదండ్రులను చూసుకోవలసిన బాధ్యత తప్పకుండా తీసుకోవాలి

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రజావాణికి 80 ఫిర్యాదులు



వరంగల్, అక్షిత బ్యూరో: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 80 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. స్వీకరించిన 80 అర్జీలలో అధికంగా రెవెన్యూ,జిడబ్ల్యూఎం సి, హౌసింగ్,డి ఆర్ డి ఓ, మిగతా దరఖాస్తులు వివిధ శాఖల దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందిస్తూ, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులై వివిధ శాఖల్లో విధులు నిర్వర్తిస్తూ తల్లిదండ్రుల పోషణ బాధ్యతలను విస్మరించారని వృద్ధులైన తల్లిదండ్రులు ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కు విన్నవించుకోగా, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి వారి పిల్లలకు చారవాణిలో సంభాషించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి గణపతి, ఆర్డీఓ ఉమారాణి, డిడబ్ల్యూ ఓ, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం

# అన్ని రకాల వడ్లకు బోనస్ ప్రకటించాలి

**కొమురవెల్లి మండలంలో పర్యటించిన జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి.**





**కొమురవెల్లి అక్షిత న్యూస్:** కొమురవెల్లి, అయినాపూర్, కిష్టం పేట గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేసిన పల్లా. 2023 ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ విధంగా అన్ని రకాల వడ్లకు 500/- రూపాయల బోనస్ చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనగామ ఎమ్మెల్యే డా, పల్లా రాజేశ్వర్ రెడ్డి. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం కొమురవెల్లి, అయినా పూర్ కిష్టంపేట, గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేశారు.

ఈ సందర్బంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతు తాను గ్రామాల్లో పర్యటిస్తున్న క్రమం లొ రైతులు తనను కలిసి కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ అందిస్తున్నారని రైతులు ఇబ్బందులు పడుతున్నారని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే అధికారులతో సమీక్షించి ఆనాడే దాదాపు 7500 వడ్ల కొనుగోలు కేంద్రాలను నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభం చేశారని అన్నారు. ఈరోజు కూడా 7500 కేంద్రాలుకొనసాగుతున్నాయని సంతోషం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 500 రూపాయలు వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పారు. దొడ్డుబడ్లకు కూడా ఇస్తామని చెప్పారు. కానీ దురదృష్టవశాత్తు ఎన్నికలు అయిపోయాక అధికారంలోకి వచ్చాక కేవలం సన్నబట్లకు మాత్రమే బోనస్ ఇస్తున్నారు అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం హామీలు నెరవేర్చే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అధికారంలోకి వచ్చాక మేనిఫెస్టో లో పెట్టిన విధంగా హామీల పై ప్రమాణం చేసిన ప్రకారం హామీ లు అన్ని నెరవేర్చాలని ఆయన అన్నారు. గతంలో సన్న వడ్లకు ప్రకటించిన బోనస్ కూడా బకాయిలు ఉన్నట్లు తెలిసిందని అవి కూడా వెంటనే మంజూరు చేయాలని కోరారు. రైతులందరికీ అన్ని రకాల వడ్లకు 500రూపాయల బోనస్ ప్రకటించాలని అన్నారు.

2015 తర్వాత మన రాష్ట్రంలో ఆనాడు 14వ స్ధానంలో ఉండే సాగు విస్తీర్ణాన్ని రెండవ స్ధానానికి కేసీఆర్ తీసుకురాగలిగారు ఉత్పాత కథ 15వ స్ధానంలో ఉంటే అది కూడా రెండవ స్ధానానికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ రెండు కలిపి ఉత్పత్తి చూసినట్టయితే భారత దేశంలోనే తెలంగాణ వరి ఉత్పత్తిలో నెంబర్వన్ స్ధానంలో ఉందన్నారు. దీనికి కారణం గత బిఆర్ఎస్ ప్రభుత్వమే కేసీఆర్అని తెలిపారు. అదే విధంగా ఇప్పుడు కూడా కొనసాగాల్సిన అవసరం ఉన్నదని సూచించారు. దానికి కావలసిన మేనేజ్మె ంట్ సాగునీరు చెరువులకు నీరు నింపుకోవడం మాత్రమే అన్నారు. తపాస్పల్లి రిజర్వాయర్ లోకి నీరు ఆలస్యంగా వస్తుందని వచ్చిన నీరు కూడా వృధాగా వెళ్ళిపోతున్నాయని యాజమాన్య పద్ధతులలో అధికారులు వైఫల్యం చెందుతున్నారని విమర్శించారు. లెఫ్ట్ కెనాల్ రైట్ కెనాల్ ద్వారా నీటిని వృధాగా లీకేజీ ద్వారా పోనిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం పట్టించుకోవడం లేదు కాబట్టే నీరు వృధాగా పోతుందని అవసరం ఉన్నప్పుడు నీరు దొరకదని అన్నారు. ప్రధానంగా రెండు డిమాండ్ చేస్తున్నానని రైతులకు సన్న వడ్లతో పాటు దొడ్డువడ్లకు కూడా 500 రూపాయల బోనస్ చెల్లించాలని తపాస్పల్లి రిజర్వాయర్లో నీటిని స్టోరేజ్ చేసి యాసంగి పంటకు రైతులకు నీరు అందించే విధంగా చూడాలని కోరారు. రైతులకు డబ్బులు వచ్చాక రైస్ మిల్లులకు వెంటనే కనెక్ట్ చేయాలని ఐకెపి కావచ్చు పిఎసిఎస్ కావచ్చు అది కనెక్ట్ చేసి ఎలాంటి దోపిడీ లేకుండా రైస్ మిల్లర్లు ఇష్టం వచ్చినట్లు వ్యవహరించకుండా ఇక్కడ ఉండే అధికారులు దానిపై నిగా పెట్టాలని ఆయన అధికారులను కోరారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు**



**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ :** సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 45 అర్జీలను, జిల్లా కలెక్టర్,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థలు కలెక్టర్ భాస్కరరావు తో కలసి అర్జీలను స్వీకరించారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృతిక, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు



**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి :** రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. అడ్డగూడూరు మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే సామేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టపడి పనిచేసే రైతును ఐకెపి నిర్వాహకులు, మిల్లర్లు, అధికారులు ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రంలోని ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ధాన్యంలో తేమశాతం 17 కు మించకుండా ఉండాలని, ధాన్యాన్ని ఆరబెట్టి తాలు మట్టి లేకుండా ప్రభుత్వం నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రంలోని అమ్ముకొని మద్దతు ధర పొందాలన్నారు. ఏ గ్రేడ్ రకానికి క్వింటాకు 2389/- రూపాయలు, బి గ్రేడ్ రకానికి క్వింటాకు 2369/- రూపాయలు సన్నధాన్యానికి అదనంగా 500/-రూపాయలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడి నాగిరెడ్డి, ఏవో పాండురంగ చారి, ఏఈఓ దయాకర్, మోత్కూర్ మార్కెట్ చైర్మన్ నూనె ముంతల విమల, వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్,ఏపిఎం కళావతి, విఓఏ వీరలక్ష్మి, వినోద, సీసీలు, యాదయ్య, ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్

# ఎలక్ట్రికల్ విద్యార్థుల పాలేరు హైడెల్ పవర్ ప్లాంట్ సందర్శన






**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం రూరల్ మండలం పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు పాలేరు మినీ హైడెల్ పవర్ ప్లాంట్ మరియు దాని పక్కనే ఉన్న సబ్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ పర్యటన ద్వారా ఇంజినీరింగ్ కాన్సెప్ట్స్‌కు ప్రాక్టికల్ కనెక్షన్ ఏర్పడుతుంది తద్వారా అకడమిక్ జ్ఞానం మరియు విద్యుత్ ఉత్పత్తి మరియు పంపిణీ వ్యవస్థలపై ప్రాక్టికల్ అవగాహన పొందారు. పాలేరు జలాశయం ఆధారంగా పనిచేసే ఈ హైడెల్ పవర్ ప్లాంట్ సామర్థ్యం 2 మెగావాట్లు. ఈ ప్లాంట్ నీటి ప్రవాహం ద్వారా టర్బైన్ మరియు జనరేటర్ తిరిగి విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది. విద్యార్థులు ఈ ఉత్పత్తి ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించారు.

కళాశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ మాట్లాడుతూ థియరీ కి ప్రాక్టికల్ అనుభవం కలిస్తేనే విద్యార్థి సంపూర్ణ ఇంజనీర్‌గా ఎదుగుతాడు అని,పరిశ్రమలో జరిగే ప్రాసెస్‌లను తెలుసుకోవడం ద్వారా ఇది భవిష్యత్తులో ఉద్యోగ నియామకాలలో ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ ఇలాంటి ఇండస్ట్రియల్ విజిట్స్ ద్వారా విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో పరిశ్రమ పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని కళాశాల అధికారులు తెలిపారు. కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ విద్యార్థుల ప్రాక్టికల్ నైపుణ్య అభివృద్ధి కోసం ఇటువంటి ఇండస్ట్రియల్ విజిట్లను తరచుగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఇలాంటి ఇండస్ట్రియల్ విజిట్స్ ద్వారా విద్యార్థులు పుస్తకాలలో ఉన్న సబ్జెక్టుకు తోడుగా ప్రాక్టికల్ నాలెడ్జ్ పొందవచ్చు అని మాట్లాడుతూ ఇండస్ట్రీ ఎక్స్పోజర్ ద్వారా విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను పెంపోందిచ్చుకోవచ్చు అని అన్నారు. కళాశాల ఎలక్ట్రికల్ హెడ్ సిహెచ్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యుత్ ఉత్పత్తి పద్ధతులు టర్బైన్ పని విధానం, కంట్రోల్ ప్యానెల్ ఆపరేషన్స్ వంటి అంశాలపై అవగాహన పొందారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో డీన్ అకాడమిక్స్ డాక్టర్ వి సుదర్శన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్,ఎలక్ట్రికల్ విభాగ అధిపతి సిహెచ్ కృష్ణ ప్రసాద్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ చిరంజీవి డాక్టర్ ప్రణతి డాక్టర్ జ్యోతి కుమార్ ఎలక్ట్రికల్ విభాగ అధ్యాపక బృందం హరినాథ్ వసుంధర, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అక్షిత People's voice AKSHITHA NATIONAL DAILY
మంగళవారం |14| అక్టోబర్ | 2025

# వర్షం దాటికి..
# వలిగొండ ఆగమాగం

**రైతులను నిండా ముంచిన అకాల వర్షం**

**ఇళ్లల్లోకి చేరిన వర్షపు నీరు**

**కూలిన ఇండ్లు**







**వలిగొండ/ అక్షిత న్యూస్:** అయ్యో వలిగొండ వర్షం దాటికి ఆగమాగం అయింది. ఆదివారం రోజున కురిసిన అకాల వర్షానికి వలిగొండ పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సుమారుగా మూడు గంటల పాటు కురిసిన భారీ వర్షానికి పెద్ద మొత్తంలో వరద నీరు వచ్చి ఇళ్లల్లోకి నీళ్లు చేరాయి. అమ్ముకోవడానికి ధాన్యపురాసులను మార్కెట్ యార్డులలో పోయాగా వర్షం దాటికి క్వింటాళ్ల కొద్ది ధాన్యం వరదలో కొట్టుకుపోయింది. దీనితో అన్నదాత దాన్ని అమ్ముకుందామన్న ఆశలు ఆవిరయ్యాయి.

**ఇండ్లలోకి చేరిన వరద నీరు**

అనుకోకుండా కురిసిన వర్షానికి అందరూ నిద్రిస్తున్న సమయంలో ఒక్కసారిగా ఉధృతంగా వర్షం కురవడంతో నీరంతా ఇళ్లలోకి చేరింది. దీనితో ప్రజలు రాత్రి నిద్రాహారాలు మాని పిల్లలోకి చేరిన నీటిని బకెట్లతో ఎత్తిపోసుకునే పరిస్థితి వారికి ఎదురైంది. ఇల్లలోకి వచ్చిన వరద నీరుతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డామని వారు తెలిపారు. ఇళ్లలోని వస్తువులు తడిసిపోయాయన్నారు.

**కూలిన ఇండ్లు**

అంతేకాకుండా వర్షానికి మండలంలోని మల్లేపల్లి గ్రామంలో పల్లెర్ల సహదేవ్ స్వాతిల ఇల్లు వర్షానికి పూర్తిగా నేలమట్టమయింది. దీనితో వారు నిరాశ్రయులమయ్యామని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. వారిని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరామర్శించి 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి, ఇందిరమ్మ ఇల్లును అందిస్తామని ప్రభుత్వం తరఫున ఆర్థిక సహకారాలు అందిస్తామని తెలిపారు

## తడిసిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**వలిగొండ/ అక్షిత న్యూస్:** తడిసిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు సోమవారం రోజున వలిగొండ మండలంలోని పలు గ్రామాలైన నాగారం, వలిగొండ మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడా రు. అనంతరం ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ ఆదివారం రోజున తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి సుమారు 12 సెంటీమీటర్ల వర్షపాతంతో ధాన్యం తడిసిందని, దానితో రైతులెవరు ఆందోళన చెందకూడదని, వరద దాటికి కొట్టుకు పోయిన ధాన్యానికి సైతం పరిహారం అందించాలని అధికారులకు సూచించారు. తడిసిన ప్రతి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు మేలు చేకూర్చుతుందని వారన్నారు. అంతేకాకుండా రైతులకు అవసరమైన టార్పాలింగ్ కవర్లు అందించి ధాన్యం తడవకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ బీమా నాయక్, తహసిల్దార్ దశరథ, ఏఒ అంజనీ దేవి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ పాడి గేదె మృతి



**అడ్డగూడూరు అక్షిత ప్రతినిధి :** విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన సంఘటన మండల పరిధిలో రేపాక ( డి ) గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. అడ్డగూడూరు మండల పరిధిలోని రేపాక (డి) గ్రామానికి చెందిన అండెం నర్సిరెడ్డి పాడి గేదె మేతమేస్తున్న క్రమంలో పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ వైర్ ప్రమాదవశాత్తు పాడి గేదకు తగిలి మృతి చెందిందని తెలిపారు. పాడి గేద విలువ సుమారుగా 90000/- రూపాయలు ఉంటుందని, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**వలిగొండ/ అక్షిత న్యూస్:** వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన నోముల మురళి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు బందారపు నవీన్ గౌడ్ (దాత), మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆయన వెంట నోముల వెంకటేష్,జువ్వగాని నరసింహ,నోముల మల్లేష్, నోముల రాజమల్లు,నోముల వెంకటేష్, నోముల శ్రీశైలం, నోముల రాములు,మధు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## దోషులు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరు

**విద్యార్థి మృతి చాలా బాధాకరం**

**రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి** గత వారం రోజుల క్రితం హుస్నాబాద్ మండలం జిల్లగడ్డ గ్రామ శివారులో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి వివేక్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ సోమవారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పాఠశాలను సందర్శించారు. పాఠశాల పరిసరాలను ఆయన పూర్తిగా పరిశీలించి మృతికి గల కారణాలను ఉపాధ్యాయుల నుండి విద్యార్థుల నుండి అడిగి తెలుసుకున్నారు అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ విద్యార్థి మృతి చాలా బాధాకరమైన విషయం అని ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం తీవ్ర దిగ్భ్రాంతులకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మృతికి గల కారణాలను ఆయన పోలీసుల నుండి అడిగి తెలుసుకున్నారు దీనిపై సమగ్ర విచారణ కొనసాగుతుందని ఇది హత్య ఆత్మహత్య అనే కోణంలో విచారణ కొనసాగుతుందని దోషులు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని ఆయన అన్నారు పూర్తి దర్యాప్తు కోసం ఎస్సీ కార్పొరేషన్ ఈడి స్పెషల్ ఆఫీసర్ గా నియమించి దర్యాప్తు కొనసాగించాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు రాష్ట్ర మంత్రి స్థానిక ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ ,రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచన మేరకు ఈరోజు పాఠశాలను సందర్శించడం జరిగిందని అన్నారు ఇప్పటికైనా ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి విద్యార్థుల భవిష్యత్తుకై పని చేయాలని సూచించారు అనంతరం పాఠశాలలో వంటశాల ను పరిశీలించి అన్నం పప్పు కూరలు ఏ విధంగా వడ్డిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు మెనూ ప్రకారం భోజనం అందించకపోతే టెండర్లు రద్దు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, హుస్నాబాద్ ఎసిపి సదానందం హుస్నాబాద్ సీఐ కె.శ్రీనివాస్ ఎస్ఐ పి. లక్ష్మారెడ్డి తాహసిల్దార్ లక్ష్మారెడ్డి ఇతర ఉన్నతాధికారులుమరియు మాల మహానాడు సంఘాల నేతలు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాముని గోపాలస్వామి**



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** నిత్యావసర వస్తువుల ధరల కనుగుణంగా హమాలీ కార్మికుల వేతనాలు, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తాడు మామూళ్లను పెంచాలని, హమాలీ కార్మికులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాముని గోపాలస్వామి డిమాండ్ చేశారు. చేర్యాల మండల సిఐటియు హమాలి కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం రేపాక కుమార్ అధ్యక్షతన చేర్యాల పట్టణ వైశ్య భవనంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కాముని గోపాలస్వామి హాజరై మాట్లాడుతూ నేడు దేశ సంపదను సృష్టించడంలో ను, ప్రజల అన్ని అవసరాలకు సంబంధించిన వస్తువులను ఎగుమతి, దిగుమతి చేసే పనుల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్న హమాలీ కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రభుత్వ గుర్తింపు లేక ప్రభుత్వం వీరిని నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని అన్నారు. ప్రభుత్వ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పని చేస్తున్న హమాలీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లారీ ఓనర్స్ యాజమాన్యం ద్వారా వీరికి లోడు చేసి తాడు కట్టడానికి ఇచ్చే వేతనం పెంచాలని ప్రభుత్వం హమాలీ కార్మికులకు గుర్తింపు కార్డులు, ఇన్సూరెన్స్, పని భద్రత, కనీస వేతనాలు, ప్రమాద బీమా, వయసు 55 సంవత్సరాలు పైబడిన వారికి ప్రత్యేక పెన్షన్ లాంటి అనేక సౌకర్యాలను కల్పించి హమాలీ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అముదాల మల్లారెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో, ప్రజా సంఘాల నాయకులు బండకింది అరుణ్,సిఐటియు హమాలీ కార్మిక సంఘం మండల నాయకులు దప్పు కిషన్,ఎలుగు రవి,పిట్టల యాదయ్య, శ్రీరాముల మహిపాల్, సింగపాక బాలయ్య, నరసింహులు, సాయిలు, పరుశరాములు, నరసయ్య, కృష్ణారెడ్డి, కృష్ణమూర్తి, రమేష్ , శ్రీనివాస్, రాములు, చందు, లింగం, మరియు వివిధ గ్రామాల హమాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.